ఈనాడు
హైదరాబాద్

# హుషారుగొలిపిన ఉద్యోగుల సమావేశం



గాయని శ్రావణి భార్గవితో కలిసి స్టెప్పులేస్తున్న చిన్నారులు

**అమీర్‌పేట:** వసతి హౌసింగ్ సంస్థ ఉద్యోగుల సమావేశం హుషారుగొలిపింది. అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు హుషారుగా గడిపారు. కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత, గాయని శ్రావణి భార్గవి నిర్వహించిన సంగీత విభావరి ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా సంస్థ సీఈవో రవీందర్‌కుమార్, ఎండీ సతీష్‌లు మాట్లాడుతూ యాంత్రికమైపోయిన 'ఉద్యోగుల జీవనశైలిలో కాసింత ఊరట, ఉల్లాసం కోసం కుటుంబ సభ్యుల సమావేశాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అంతకుముందు వారు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉద్యోగుల ఆటపాటలతో సందడి నెలకొంది.